# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 228 | గురువారం | 14 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5





## గ్రేటర్ కమిషనర్‌గా అశ్విని తానాజీ వాకడే

వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ గా అశ్విని తానాజీ వాకడేను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్న ఆమెను గ్రేటర్ కమిషనర్ గా బదిలీ చేశారు. ఈ మేరకు గురువారం సాయంత్రం 3.15గంటలకు బల్దియా ప్రధాన కార్యాలయంలో అమె కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది కమిషనర్ ను కలిసి అభినందలు తెలిపారు. - వరంగల్ వాయిస్, వరంగల్

# ఛీ ఇవేమి రాజకీయాలు..!



- పడిపోతున్న నైతిక విలువలు
- జంప్, హైజంప్‌లతో హంగామా
- నిసిగ్గుగా పార్టీ మారుతున్న నేతలు
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న ప్రజాప్రతినిధులు
- పార్టీలు మారినా పదవులు వదలని నేతలు
- అధికారంలో ఉన్న పార్టీలో చేరితే సొంత పనులు చక్కదిద్దుకోవచ్చనే ఆలోచన



రాజకీయాల్లో విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి నిసిగ్గుగా చేరిపోతున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ నైతిక విలువలను కాలరాస్తున్నారు. జంప్‌లు.. హై జంప్‌లతో హంగామా సృష్టిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులను చూస్తుంటే రంగులు మార్చే ఊసరవెల్లి సిగ్గు పడటమే కాదు.. అదే నయమనే భావన కలుగుతోంది. పైకి అభివృద్ధి మంత్రం జపిస్తున్నా.. సొంత పనులు చక్కబెట్టుకునేందుకు, ఆస్తులను కాపాడుకునేందుకు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు. పదవుల కోసం చొక్కా విప్పినంత ఈజీగా పార్టీలు మార్చుతున్నారు. మరో విచిత్రమేమింటంటే.. ఏ పార్టీలో చూసినా అవే ముఖాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన పరిణామాలు, రాజకీయాల్లో నాయకులు వ్యవహరిస్తున్న తీరును చూసి జనం చీదరించుకుంటున్నారు. ఇవేం.. రాజకీయాలంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. తూ.. మీ బతుకులు చెడ.. అంటూ తిట్ల దండకం అందుకుంటున్నారు.

- వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి

వివరాలు 2లో..



8లో

## మెదడు వాపు మళ్లీ వస్తోంది

యశోదలో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు

ఆసుపత్రి కన్సల్టెంట్, న్యూరాలజిస్ట్ డాక్టర్ జి.వరుణ్ రెడ్డి



8లో

## 10.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

విలువ రూ.2.50 లక్షలు | ఇద్దరు నిందితుల అరెస్ట్




8లో..

## బీఆర్ఎస్ మీటింగులకు.. మేయర్ డుమ్మా!

కేసీఆర్, కేటీఆర్ మాటలు బేఖాతర్

# ఛీ.. ఇవేమి రాజకీయాలు..!



- పడిపోతున్న నైతిక విలువలు
- జంప్, హైజంప్ లతో హంగామా
- నిసిగ్గుగా పార్టీ మారుతున్న నేతలు
- ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న ప్రజాప్రతినిధులు
- పార్టీలు మారినా పదవులు వదలని నేతలు
- అధికారంలో ఉన్న పార్టీలో చేరితే సొంత పనులు చక్కదిద్దుకోవచ్చనే ఆలోచన

**వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి :** నీతి, నియమం లేదు.. ధర్మాధర్మాలు అసలే అక్కర్లేదు. పదవి ఉంటే పార్టీలో ఉండటం.. పదవి ఊడితే ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరిపోవడం నేటి ట్రెండ్ గా మారింది. స్వప్రయోజనాలకోసం రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారు. ఎన్నుకున్న, నమ్ముకున్న ప్రజలు ఏమనుకుంటారోనన్న కనీస సోయిని మరిచి వ్యవహరిస్తున్నారు. జనం ఛీ కొడుతారని తెలిసి కూడా నిసిగ్గుగా వలసలు కొనసాగిస్తున్నారు. ఈ పార్టీ నుంచి ఆ పార్టీలోకి.. ఆ పార్టీ నుంచి ఈ పార్టీలోకి మారడం సర్వసాధారణంగా మారింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దోచుకున్న వారంతా నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారు. అంతకు ముందూ ఇదే సీన్ రిపీటైంది. దీంతో ఏ పార్టీలో చూసినా అవ్వే ముఖాలు దర్శనమిస్తున్నాయి. దీనికంతటికీ అభివృద్ధి, సంక్షేమమే అంటూ కలరింగ్ ఇచ్చుకుంటున్నారు. సంవత్సరాల తరబడి పదవులను అనుభవిస్తున్నారు. దీంతో ఇక కొత్తవారికి చోటేది..? కొత్త ముఖాలకు స్థానం ఏదీ..? ద్వితీయ శ్రేణి నాయకత్వానికి అవకాశాలేవీ..? పార్టీ కోసం కష్టపడిన నాయకుల పరిస్థితి ఏమిటి..? అన్న ప్రశ్నలు ఉద్భవిస్తున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం అహోరాత్రులు కష్టించి పనిచేసిన 'సేవకులను' ఆ పార్టీలు మోసం చేస్తున్నాయి.

## కార్యకర్తల పరిస్థితి ఏం కావాలె..?

ఏ పార్టీకైనా బలం.. బలగం.. కార్యకర్తలే. అధికారంలో ఉన్నా.. లేకపోయినా పార్టీకి చిత్త శుద్ధితో పనిచేస్తారు. కార్యకర్తల త్యాగ ఫలితమే వారు అనుభవిస్తున్న పదవులు. కానీ, కొంత మంది నాయకులు ఈ విచక్షణ మరిచి పదవుల కోసం అర్రులు చాచుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకుంటున్నారు. కార్యకర్తలు మాత్రం... ఎన్ని కేసులైనా.. నిర్బంధాలు విధించినా.. తాము నమ్ముకున్న పార్టీ, సిద్ధాంతాల కోసం ఊపిరి ఉన్నంత కాలం పనిచేస్తూనే ఉంటారు. దాడులు, ప్రతి దాడులతో ఇబ్బందులైనా పార్టీ జెండా వీడరు. భూజాలు కాయలు కాసినా అలుపెరుగకుండా పార్టీ జెండా మోస్తారు. ఆ జెండా నీడలోనే ఒదిగిపోతారు. చివరకు కాటికి చేరి కట్టే కాలే వరకు జెండా కప్పుకునే లోకం విడిపోతారు. అంతా నిబద్ధత, నిజాయతీ కార్యకర్తలకు ఉంటుంది. పార్టీనే తన కుటుంబంగా భావిస్తారు. తోటి కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా భావించి ఒకరికొకరు సహాయపడుతారు. కానీ, నాయకులు, ప్రజాప్రతినిధులు మాత్రం రాత్రికి రాత్రే పార్టీ మారి క్యాడర్ కు తీరని ద్రోహం చేస్తున్నారు. నమ్ముకున్నవారిని నట్టేట ముంచుతున్నారు. ప్రజా క్షేత్రంలో తమ నాయకుడి గురించి ప్రజల్లో చైతన్యం కల్పించిన క్యాడర్ కు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. అభివృద్ధి కోసమే అని కవరింగ్ ఇస్తున్నా.. లోన మాత్రం వారి సొంత పనులు చక్కబెట్టుకోవడం.. ఆస్తులను కాపాడుకోవడమే లక్ష్యంగా పార్టీ మారిపోతుండటంతో ప్రజలు ఛీ కొడుతున్నారు. నాయకుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.

## నయ వంచకులదే రాజ్యం..


రోజురోజుకూ రాజకీయాల్లో నైతిక విలువలు నశిస్తున్నాయి. అధికారంలో లేకపోతే ఒక్క క్షణం కూడా ఉండలేకపోతున్నారు. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన పార్టీ అధికారం కోల్పోతే అండగా ఉండాల్సింది పోయి.. క్షణం ఆలోచించకుండా అధికార పార్టీలో చేరిపోతున్నారు. అయితే, పార్టీ మారుతున్నప్పుడు నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలి. కానీ, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నేతలు కనీస నైతిక ధర్మం పాటించడం లేదు. సొంత పనులు చక్కబెట్టుకోవడం, అధికారం చెలాయించడం, ఆస్తుల సంరక్షణ కోసం పార్టీలను ఫిరాయిస్తున్నారు. పాత పరిచయాలతో కాళ్లా వేళ్లా పడి పదవులను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కౌన్సిలర్ నుంచి మొదలుకొని మేయర్ వరకు.. సర్పంచి నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ వరకు అందరూ నీతి బాహ్య రాజకీయాలకు తెరతీస్తున్నారు.

## దొంగలు.. దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా..

ప్రస్తుత రాజకీయాలు భ్రష్టుపట్టాయి. నీతి, నియమం లేదు. సిగ్గు, శరం అసలేలేదు. ప్రజలు ఏమంటారోనన్న భయం లేదు. కనీసం ఆ నాయకుడికి ఇంట్లో కూడా విలువ ఉంటుందో లేదో తెలియదు. దొంగలు.. దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు పదవులను పంచుకుంటున్నారు. మొత్తంగా ప్రస్తుత రాజకీయాల్లో 'నయ వంచకులదే రాజ్యం' నడుస్తున్నది. 1982 వరకు కాంగ్రె స్ లో ఉన్న వారంతా టీడీపీలో చేరి అధికారం చేపట్టారు. 2014 లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) అధికారంలోకి రాగానే మళ్లీ ఆ పార్టీ కండువాలు కప్పుకున్నారు. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అవకాశవాద రాజకీయాలకు తెర తీశారు. మళ్లీ ఆ ముఠా నాయకులే కాంగ్రెస్ లో కొంత మంది చేరగా.. మరికొందరు చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అవసరమైతే కాళ్ల బేరమాడుతున్నారంటే అతిశయోక్తి కాదు. అయితే, ఇక్కడ పార్టీ మారిన నేతలు వచ్చినప్పుడల్లా సొంత పార్టీలో నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఈ పార్టీ ఆ పార్టీ కాదు.. అన్ని పార్టీల్లో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు పడుతున్న బాధలే.. అయితే, నమ్ముకున్న కార్యకర్తలకు పంగనామాలు పెడుతూ.. పార్టీ మారుతుండటం విస్మయానికి గురిచేస్తున్నది.

# వద్దయ్యా వద్దు.. పబ్లిక్ ఫెయిల్ ఫిగర్స్ మాకొద్దు

**బీఆర్ఎస్ నేతల చేరికలపై కాంగ్రెస్ అనాసక్తి**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అనుకున్నది ఒక్కటి..అయిందొక్కటి.. బోల్తా కొట్టిందిరో బుల్ బుల్ పిట్ట..అన్న పాట ప్రస్తుత డోర్నకల్ రాజకీయ పరిస్థితులకు సరితూగుతుంది. మూడు నెలల క్రితం అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు కొందరు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో రికమెండేషన్స్ చేస్తూ మానుకొట జిల్లా మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరేందుకు దారులు వెతుకుతున్నారు. గతంలో ఎవరైనా పార్టీ మారాలని నిర్ణయించుకుంటే తొలుత ఆ పార్టీకి రాజీనామా చేసి ఇష్టమైన పార్టీలో చేరేవారు. అప్పుడు సదరు నాయకులకు సగర్వంగా ఆహ్వానం పలికి కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకోవడం రాజకీయ సాంప్రదాయంగా ఉండేది. నేడు వీటికి భిన్న రాజకీయ పరిస్థితులు డోర్నకల్ లో ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీలో మండల, జిల్లా స్థాయి నాయకులుగా ఎదిగిన కొందరు పదవులను అనుభవిస్తూనే కుటుంబ సమేతంగా కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఇప్పటికే వీరిపై ఇసుక, మట్టి తరలింపు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో అక్రమాలు చేసినట్లు ఆరోపణలున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారికి ,బినామీలకు మాత్రమే ప్రభుత్వ పథకాలు ఇప్పించడం, అధికారాన్ని అడ్డం పెట్టుకొని అభివృద్ధికి ఆటంకం కలిగించడం, పోలీస్ స్టేషన్లలో పైరవీలు, ప్రభుత్వ నిధులకు గండి కొట్టడం, అధికార దుర్వినియోగానికి పాల్పడడం, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం లాంటి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. అధికారం కోసం పార్టీలు మారుతున్న వీరిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దంటూ పార్టీ క్యాడర్ సూచిస్తోంది. అవినీతి, అక్రమార్కులను పార్టీలోకి తీసుకుంటే తామంతా పార్టీకి రాజీనామా చేస్తామని బహిరంగంగా హెచ్చరిస్తున్నారు.

## విభిన్నం.. విచిత్రం..

రాజకీయాల్లో పండుపండిన నాయకులను తీసుకొని క్యాడర్ ని పోగొట్టుకోవడం కంటే వారిని వద్దని చెప్పటమే మేలు అని భావించిన కాంగ్రెస్ అధినాయకులు చేరికలు వద్దంటూ తిరస్కరిస్తున్నారు. కాగా తామంతా కాంగ్రెస్ లో చేరుతున్నాం మీరు కూడా రావాలని పలువురిని ఫోన్ల ద్వారా, గృహాలకు వెళ్లి ఆహ్వానించిన బీఆర్ఎస్ నాయకులను పరిస్థితి నేడు అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీని నష్టపరచాలని చూసిన నాయకుల వివరాలు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తో పాటు బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత వద్దకు చేరుకున్నాయి. ఈ నెల 17వ తేదీ వరకు ఎవరెవరి చేరికలు ఉంటాయో గమనించి తర్వాత వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామంటూ ఆ పార్టీ జిల్లా నాయకులు ప్రకటిస్తున్నారు. అయితే ఇలాంటి రాజకీయాలు ఎన్నో చూసాం కానీ పార్టీలోకి వచ్చే నాయకులను వద్దు అనే సంస్కృతికి డోర్నకల్ నియోజకవర్గంలోనే బీజం పడిందా.. అనే రాగం వినిపిస్తుంది. అసలు రాజకీయాలు తెలియాలంటూ మరో వారం, పది రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# ఏడు విడతల్లో ఎన్నికలు

**ఎల్లుండి షెడ్యూల్ విడుదల**

**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధమైంది. 48 గంటల్లో ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. శనివారంలోపు నోటిఫికేషన్‌ను రిలీజ్ చేసేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఎన్నికల కమిషన్ ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను సేకరించింది. మొత్తం ఏడు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఇక లోక్‌సభ ఎన్నికలతో పాటు.. ఏపీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు కూడా నోటిఫికేషన్ విడుదల కానుంది. అక్కడ కూడా లోక్‌సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కుక్కలతో అప్రమత్తంగా ఉండాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** తమ ప్రాంతాలలో విచ్చలవిడిగా తిరుగుతున్న ఊర కుక్కల పట్ల విద్యార్థులందరూ అప్రమత్తంతో ఉండాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. 14న కరీమాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై కుక్కల పట్ల ఏ విధంగా వ్యవహరించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి రోజులలో విపరీతంగా కుక్కల బెడద వల్ల విద్యార్థులు ఒంటరిగా వెళ్లలేకపోవుచున్నారని, కొన్ని ప్రాంతాలలో ఒంటరిగా వెళుతున్న చిన్నపిల్లలను విపరీతంగా గాయపరచడం వలన మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. విద్యార్థులు తమ తమ ఇళ్లలో నుంచి వచ్చినా వెళ్లిన గుంపులు గుంపులుగా వెళ్లాలని కుక్కలకు దూరంగా వెళ్లాలని విద్యార్థులకు తెలియపరిచారు. మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిందని, తొలుత మన కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయుడు మాధవి, ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు రేఖతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, జవాన్లు సతీష్, ప్రశాంత్ లు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకం కలిసిన కొమ్మూరి



**వరంగల్ వాయిస్, జనగామ :** నియోజకవర్గంలో స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ (ఎస్ డీఎఫ్) 10 కోట్లు, జనగామ మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, చేర్యాల మున్సిపాలిటీకి రూ.10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అధికారులు అంకిత భావంతో పనిచేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపీడీఓ, ఎంపీఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడిని నివారణకు చేపట్టాల్సిన చర్యలు ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనులు జరిగిన తీరు గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను ప్రజా సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకిత భావంతో పనిచేయాలని నిర్లక్ష్యం వహించవద్దని వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాలలో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే అందుకు అవసరమైన నిధులు ఇప్పటికే 2కోట్ల 14లక్షల 80వేల రూపాయలు మంజూరి తీసుకురావడం, ఆ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు

# వ్యవసాయ రంగాన్ని దివాలా తీస్తున్న మోడీ

### రైతు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### కార్మిక సంఘాల భారీ నిరసన ప్రదర్శన




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలతో దేశ వ్యవసాయం దివాలా తీసి రైతాంగం సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ అన్నారు. మోడీ బీజేపీ పాలనకు చరమగీతం పాడితే తప్ప రైతు కార్మిక కష్టజీవుల హక్కులు రక్షించబడమన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) ఆధ్వర్యంలో రైతు కార్మిక సంఘాలు మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి భారీ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎస్ కే యం జిల్లా కన్వీనర్ కుటుంబ బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్కేఎం రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి, వీరగోని శంకరయ్య, చంద్రన్న, రాచర్ల బాలరాజు, ఓదెల రాజన్న మాట్లాడుతూ కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామని, మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలను తీసుకొస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కారన్నారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసి రాయితీలు ఇచ్చి పెంచి పోషిస్తూ రైతులు పండించిన పంటలకు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించకుండా దళారులు వ్యాపారులు దోచుకునే విధంగా చట్టాలను మార్చడం సిగ్గుచేటని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతాంగం ఐక్యంగా దేశాన్ని కాపాడండి, రైతాంగాన్ని రక్షించండి, రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయండని దిక్కులు పిక్కటిల్లేలా సుదీర్ఘకాలంగా పోరాడుతున్న పట్టించుకోని మోడీ ప్రభుత్వం ఒకే దేశం ఒకే మార్కెట్ అంటూ అదానీ, అంబానీలకు దేశ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం చేస్తున్న ప్రజాస్వామ్య ఉద్యమంపై నిర్బంధం ప్రయోగించి రైతుల ప్రాణాలను బలికొంటూ హక్కులు భంగం కలిగిస్తుందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతాంగాన్ని దేశాన్ని కాపాడుకోవాలంటే మోడీ ప్రభుత్వం గద్దె దిగాలని ఆ దిశలో ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తక్షణమే రైతుల పంటలకు కనీసం మద్దతు ధర చట్టం రైతు ఉద్యమానికి ఇచ్చిన హామీల అమలు చేపట్టాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల జిల్లా నాయకులు చిర్ర సూరి, నర్ర ప్రతాప్, గన్నారపు రమేష్ , గంగుల దయాకర్, పుల్ల రమేష్, చుక్క మొగిలి, మంద రవి, మహమ్మద్ బషీర్, కందికొండ కుమారస్వామి, ఎల్లబోయిన రాజు, పసునూటి రాజు, అంశాలు రెడ్డి, సంపత్ మోహన్ రావు, సాయిలు, పాషా అశోక్, పరిమళ గోవర్ధన్, రాజులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం పర్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు పిలుపునిచ్చారు. వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో టీఎంఐ ఫౌండేషన్ ట్రస్ట్ వారి సహకారంతో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 16 శనివారం స్థానిక హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉదయం పది గంటల నుంచి నిర్వహించబడే ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 3వేలకు పైగా వివిధ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ నియామకాలను చేపట్టడం జరుగుతుందని. ఈ జాబ్ మేళాలో పాల్గొను యువత కనీసం పదవ తరగతి పాసై వుండాలన్నారు. ఇందులో పాల్గొనే యువత ముందుగా bit.ly/jmform సైట్ ద్వారా తమ వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. వరంగల్ కమిషనరేట్ పోలీసులు అందిస్తున్న ఈ సదావకాశాన్ని సద్వినియోగించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ యువతకు తెలిపారు.

## మండుతున్న ఎండలు.. అడుగంటిన భూ గర్భ జలాలు



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ఎండలు దంచి కొడుతున్నాయి. మార్చి నెల ప్రారంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఎండ ప్రభావానికి మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు గణనీయ స్థాయిలో పడిపోయాయి. దీంతో బోర్ బావులలో నీరు ఇంకిపోయి పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. గత కొన్ని సంవత్సరాలుగా మే నెల వరకు ఎటువంటి అంతరాయం లేకుండా నడిచిన బోర్లు ఈ సంవత్సరం మార్చి నెల మొదట్లోనే సన్నని ధారగా పోయడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 2023 నుంచి మార్చి 2024 వరకు దాదాపు 6 నెలల పాటు ఒక్కసారి కూడా వర్షం పడకపోవడంతో వాగులు, చెరువుల్లో నేటి మట్టం కనిష్ట స్థాయికి పడిపోయింది. దీనికి తోడు మరమ్మతుల పేరుతో మేడి గడ్డ, అన్నారం బ్యారేజ్ లలో నీటిని కిందికి వదలడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులలో నీరు ఎండిపోతుంది. మండలంలో యాసంగి వరి పంట చేతికి రావడానికి మరో రెండు నెలల టైం పట్టే అవకాశం ఉంది. ఇప్పుడే భూ గర్భ జలాలు తగ్గి బోర్లు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, రానున్న రెండు నెలలు తమకు గడ్డు కాలమే అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కూరపాటి లింగమూర్తి సంతాప సభను జయప్రదం చేయండి

### వరంగల్ చౌరస్తాలో పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పీడిత ప్రజల పక్షపాతి విప్లవ కార్మికోద్యమ నేత ఐఎఫ్ టీయూ జాతీయ నాయకుడు కామ్రేడ్ కూరపాటి లింగమూర్తి గత నెల 19న హైదరాబాదులో అనారోగ్యంతో, మరణించారని ఆయనను స్మరిస్తూ ఐఎఫ్ టీయూ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న సంతాప సభ వరంగల్ లోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద ఉన్న లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ లో జరుపుతున్నామని ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ తెలిపారు . లింగమూర్తి సంతాప సభను జయప్రదం చేయాలని వరంగల్ చౌరస్తాలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగుల దయాకర్ మాట్లాడుతూ కూరపాటి లింగమూర్తి నగరంలో విప్లవ కార్మిక ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారని తెలుపుతూ ముఖ్యంగా ఆజం జాహి మిల్లు కార్మికుల కోసం ప్రింటింగ్ అండ్ బైండింగ్ కార్మికుల వేతనాల కోసం యూనియన్ స్థాపించి అనేక విజయాలు సాధించి పెట్టారని ఆయన గుర్తు చేశారు .నాటి ప్రభుత్వం లింగన్నను అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టి అక్రమ కేసులు బనాయించి జైలులోకి పంపించిందని, అయినప్పటికీ ప్రభుత్వం నిర్బంధాన్ని ఎదుర్కొంటూ విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మించాడని ఆయన అన్నారు. తెలుగు రెండు రాష్ట్రాల్లో ఐఎఫ్ టీయూ జాతీయ నాయకుడిగా పని చేశారని కార్మిక వర్గంతో పాటు వివిధ వర్గాల ప్రజలు పాల్గొని సంతాప సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు, ఐఎఫ్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి బన్న నర్సింగం, పీవైఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు, ఇనుముల కృష్ణ, వనం కిరణ్, కే రాజేందర్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిజం సిద్ధాంతాన్ని రూపొందించిన మహనీయుడు కారల్ మార్క్స్

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి**



**వరంగల్ వాయిస్,హనుమకొండ :** పీడిత ప్రజల కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని రూపొందించిన మహనీయుడు కారల్ మార్క్స్ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ప్రపంచ మేధావి కారల్ మార్క్స్ 141వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కారల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా పోరాడండి.. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో శ్రామికుల శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని ప్రపంచ కార్మికులను ఏకం చేసిన సిద్ధాంతకర్త కారల్ అన్నారు. కారల్ మార్క్స్ ఆలోచనలు కార్మికుల అభివృద్ధికి దోహద పడటమే కాక ప్రపంచ వ్యాప్తంగా విప్లవాలకు కారణమయ్యాయని అన్నారు. పెట్టుబడిదారుల గుట్టు రట్టు చేసి మిగులు విలువను విశ్వవ్యాప్తం చేసిన మహోన్నతుడు కారల్ మార్క్స్ అని అన్నారు. ప్రపంచ కార్మికులకు సమస్త పీడిత ప్రజలకు ఆప్తుడైన కామ్రేడ్ కార్ల్ మార్క్స్ కి సీపీఐ విప్లవ జోహార్లు అర్పిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, నాయకులు జక్కు రాజు గౌడ్, కొట్టెపాక రవి, కండె నర్సయ్య, భాషబోయిన సంతోష్, ఏషబోయిన శ్రీనివాస్, అంబి సాంబయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మ వారిని దర్శించుకున్న కడియం కావ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా గురువారం వరంగల్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కడియం కావ్య భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారితో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## సీఆర్‌పీఎఫ్ పోలీసు బలగాల కవాత్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ సబ్ డివిజన్ ఏసీపీ నందిరాం నాయక్ ఆధ్వర్యంలో సీఆర్ పీఎఫ్ పోలీసు బలగాల కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల్లో ధైర్యం, స్థైర్యం, మేము ఉన్నామనే భరోసా ప్రజలకు కల్పించేందుకు మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేపీఎన్ రోడ్డు, ఎస్వీఎన్ రోడ్డు, పోచమ్మ మైదాన్ జంక్షన్, ఎంజీఎం సర్కిల్ మీదుగా మట్వాడ పోలీస్ స్టేషన్ వరకు సీఆర్పీఎఫ్ పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడ సీఐ తుమ్మ గోపి, ఎస్ఐలు, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగర ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ 57వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హనుమకొండ 57వ డివిజన్ లో గాంధీ నగర్ నుంచి అశోక కాలనీ వరకు రూ.7 లక్షల నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుబడిందన్నారు. వారు కేవలం ప్రచార ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి జరగలేదని అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి సుధాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ కాపీ అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 5వ డివిజన్ దాసరివాడకు చెందిన మొహమ్మద్ ఆసిఫ్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరారు. అతడి వైద్యం కోసం రూ.1లక్ష ఖర్చు అవుతాయని హాస్పిటల్ లో వైద్యులు చెప్పడంతో అతడి తండ్రి మొహమ్మద్ ఆబిద్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. వెంటనే ఎమ్మెల్యే నాయిని స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) కింద రూ.60, 000 సాంక్షన్ చేయించారు. సీఎం రిలీఫ్ నుంచి శాంక్షన్ అయిన ఎల్ ఓసీ కాపీని వైద్య ఖర్చులకు బాధితుడు మొహమ్మద్ ఆసిఫ్ కు గురువారం ప్రజా భవన్ లో అందచేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత జాబ్ మేళాను వినియోగించుకోవాలి

**పరకాల సీఐ రవిరాజు**



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ పోలీస్, టీఎంఐ ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఉచిత జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రవిరాజా తెలిపారు. 3000లకు పైగా ఉద్యోగాలు 15కు పైగా సంస్థలు నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, రైజ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఐ ప్రాసెస్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, రిలయన్స్ జియో లాంటి మరిన్ని సంస్థలు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తున్నాయని 10వ తరగతి నుంచి పీజీ పూర్తయిన వారు ఈ జాబ్ మేళాను పరకాల పట్టణ, మండల నిరుద్యోగులు విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఐ రవిరాజా అన్నారు. పాల్గొనే ముందుగా యువత %ఎ.శ్రీఎ/ఁఏటశీఏ% సైట్ లో నమోదు చేసుకోవాలన్నారు.

## రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఈదురు కళ్యాణ్




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు కళ్యాణ్ రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. టీఎస్పీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) పరీక్ష, గ్రూప్-4 పరీక్షల్లో మెరిట్ మార్కులు సాధించి ఓపెన్ కోటాలో రెండు ఉద్యోగాలను పొందారు. చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు భిక్షపతి ఉమారాణి దంపతులకు చెందిన వారి కుమారుడు కళ్యాణ్ గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి కోచింగ్ లేకుండా, కష్టపడి చదువుతూ మొదటి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ తన అమ్మ నాన్న, కుటుంబ ప్రోత్సాహంతో తాను కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించినట్లు తన ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా మౌనిక



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** మండల పరిధిలోని విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ గా రామ్ శెట్టి మౌనిక, ఏడీఈ గంగారెడ్డి నుంచి ఏఈ బాధ్యతలు గురువారం స్వీకరించినట్లు మౌనిక తెలిపారు. హసన్ పర్తి మండలంలో విధుల్లో చేరడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఉన్నతాధికారుల సూచనలతో మండల అధికారుల సమన్వయంతో, ఇతర విభాగాల సహకారంతో విద్యుత్ అంతరాయం లేకుండా తన వంతు సేవలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ప్రధాన కార్యాలయం నుంచి జూనియర్ అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారం చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండలంలోని నాగారం గ్రామంలో కంకణాల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో గురువారం గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాను పగలకొట్టిన బీరువాలోని తులం నర బంగారం, రూ.10000 నగదు దొంగలించారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత పదిహేను రోజుల కిందట కూడా కాలనీలో దొంగతనం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ చాకచక్యం ప్రదర్శించి వాటికంట పడకుండా తప్పించుకున్నారంటే గ్రామవాసులే ఈ దొంగతనానికి పాల్పడుతున్నారని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను కలిసిన కళావతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా నూతన జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డా.బి.కళావతి బాయి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

# సమాజ అభివృద్ధికి పాటుపడాలి

## పీవీ ప్రభాకర్ రావు పిలుపు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జీవితంలో స్థిరపడ్డ తరువాత మనం సంపాదించిన మొత్తంలో కొంత మేర సామాజిక సేవకు ఖర్చు చేయాలని మాజీ ప్రధాని భారతరత్న పీవీ.నరసింహారావు తనయుడు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి భీమారం సాయిని వేడుకల మందిరంలో లయన్ పెండెం రమేశ్ బాబు అధ్యక్షతన కన్నుల పండువగా జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 రీజయన్ %××%" పెండం ప్రాంతీయ సమావేశం" లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజ అభివృద్ధికి స్వతహాగా పాటుపడే వారిని ప్రజలు గుండెల్లో హత్తుకునే విషయాలు మనం చూస్తున్నామని తెలిపారు. తమ తండ్రి స్వర్గీయ పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో నిరుపేదలకు భూములు దక్కాలన్న ఆలోచనతో భూసంస్కరణల చట్టాన్ని తెచ్చి తనకున్న ఎనిమిది వందల ఎకరాల భూమిని ప్రభుత్వ పరం చేసి నాడు ప్రజల గుండెల్లో నిలిచాడని, దీనికి తోడు భారత ప్రధానిగా నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టి భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేరు గడించారని పేర్కొన్నారు. అవే సంస్కరణు ప్రభుత్వాలు కొనసాగించం ద్వారా మనదేశం ప్రపంచ దేశాలకు పోటీగా వృద్ధి చెందడం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల దేశ అత్యున్నతమైన పురస్కారం భారతరత్న అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇది కేవలం సేవాతత్పరత కోసం అందించిన బహుమతిగా అభివర్ణించారు. లయన్స్ క్లబ్ కార్యక్రమాలలో తాను మొదటి సారి పాల్గొంటున్నప్పటికి ఇందులో సుదీర్ఘ కాలం సేవలు చేస్తున్న నిష్ణాతులైన పూర్వ గవర్నర్లు, ప్రస్తుత గవర్నర్ వెంకటేశ్వర్ రావు, క్యాబినెట్ సభ్యులను కలువంతో పాటు సమీప బంధువులను కలిసే ఆవకాశం వచ్చిందని తెలిపారు. విశిష్ట అతిథి బలగం ఫేం మైమ్ కళాకారుడు మైమ్ మధు మాట్లాడుతూ తన జీవనయానం ఆటంకాలు లేకుండా ముందుకు సాగడానకి వరంగల్ జర్నలిస్టులు, చిన్ననాడు చదువు చెప్పిన గురువులతో పాటు ఎంతో మంది చేయూతనిచ్చారని తెలిపారు. వాసవీ, రోటరీ, లయన్స్ సామాజిక సంస్థలు ఎల్లప్పుడూ తన మైమ్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో ప్రజల దృష్టిని పొందానన్నారు. దీని ద్వారా ప్రపంచ దేశాలలో పర్యటించే ఆవకాశం కలిగిందని తెలిపారు. లయన్ పెండెం రమేశ్ బాబు నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో రెండు దశాబ్దాల క్రితం ఆవకాశం వచ్చిన సంగతి గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు రావు తమ నాయకత్వంలో అవసరార్థులకు కావలసి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ నెల 31న జరిగే జిల్లా స్థాయి సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పూర్వ గవర్నర్లు లయన్ డా.సుధాకర్ రెడ్డి, కన్న పరుశరాములు, గోపాల్ రెడ్డి, లక్ష్మినరసింహారావు, రాజిరెడ్డి ముచ్చ, లవకుమార్ రెడ్డి, పొట్ట పల్లి శ్రీనివాసరావు, విడిజిలు వెంకటరెడ్డి, చంద్రశేఖర్ ఆర్యా, సీనియర్ లయన్స్ సుధాకర్ రెడ్డి, నరసింహారావు, వనం గోపాల్, వెంకటరమణా రెడ్డి, మనోహర్ రావు, పీవీ మదన్ మోహన్, వామన్ రావు, టి.నరేందర్,వినోద్, రఘోత్తం రెడ్డి, శ్యాం సుందరాచార్యలు, గురుమూర్తి, మోత్కారి వెంకట్, మూల శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, సయ్యద్ మొయిన్ తో పాటు అనేక మంది పాల్గొన్నారు. రీజన్ పరిధిలోని క్లబ్బులు తాము చేసి సేవా కార్యక్రమాలపై బ్యానర్ ప్రజెంటేషన్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో తాడూరి రేణుక బృంద చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పెండెం రమేశ్ దంపతులను గజమాలతో వివిధ క్లబ్బుల ప్రతినిధులు సన్మానించారు. సీనియర్ లయన్ పెండెం వేణుమాధవ్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని కంఠాత్మకూర్ వాగుపై రూ.10 కోట్లతో ఫోర్ లైన్ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ పరకాల రెండు జాతీయ రహదారులు కలుపుతూ వెళ్లే రోడ్డు కంఠాత్మకూర్ వద్ద గల వాగు వల్ల వర్ష కాలంలో రవాణా వ్యవస్థ దెబ్బతిని ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పతున్నారని, గత 10సంవత్సరాల క్రితం నుంచి ఈ ప్రాంత ప్రజలు ఆందోళన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గత సంవత్సరం రూ.7కోట్లతో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభం కూడా చేయలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరకాల ప్రాంత అభివృద్ధిని కోసం కంఠాత్మకూర్ వాగుపై రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాగుపై ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి అవసరమని గుర్తించి అధికారులతో చర్చించి అందుకు అవసరమయ్యే నిధులు రూ.10 కోట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంజూరు కోరుతూ విజ్ఞప్తి చేశారు. వెంటనే వారు మంజూరు ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో పనులు ప్రారంభించాలని అధికారును ఆదేశించామని ఆయన తెలిపారు. కంఠాత్మకూర్ వాగుపై బ్రిడ్జి లేక అనేకమంది ప్రమాదాలకు గురైనారని, తమ చిరకాల కోరిక నెరవేరనున్నదని ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఫోర్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకుని వచ్చి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల కంఠాత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేఎం జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాకు ఎస్కేఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా ధర్నాను ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు నల్లపు సుధాకర్ లు మాట్లాడుతూ బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం భారత రైతాంగం ఢిల్లీ నగర నడిబొడ్డున కరోనా కష్టకాలంలో సైతం ఉద్యమించిన రైతాంగం నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేలా చేయాలని కోరారు.

## దేవస్థాన కమిటీ డైరెక్టర్‌గా తంగళ్లపల్లి సత్యనారాయణ




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన కమిటీ డైరెక్టర్ గా చర్లపాలెంకు చెందిన బ్రహ్మశ్రీ తంగళ్లపల్లి సోమ సత్యనారాయణ చారి నియమితులైన సందర్భంగా గురువారం తొర్రూరులోని శ్రీమాతా గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి ఆహ్వానించి శాశ్వత నిధి నిర్వహణ కమిటీ శాలువాతో పూలమాలతో వారిని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత నిధి నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కల్లూరి నాగేంద్రా చారి, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి పూర్ణాచారి, ఉపాధ్యక్షులు బోగోజు సదానంద చారి, పబ్బోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శి రాగి శ్రీనివాసాచారి, గజ్జెల వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ, రాగి భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి ఒంటి పూట బడులు సంపూర్ణంగా నిర్వహించాలి

### టీపీటీఎఫ్ అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తీవ్రమైన ఎండలు ,ఉష్ణోగ్రతలు ఉన్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విద్యాశాఖ జీ నిబంధనల మేరకు ఈనెల 15 నుంచి అన్ని ప్రైవేట్ పాఠశాలలో కచ్చితంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచే విపరీతమైన ఎండ తీవత్ర ఉన్న కారణంగా, ప్రభుత్వ, విద్యాశాఖ నిబంధనలు ఏ విధంగా ఉన్నాయో అదేవిధంగా ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చల్లని నీరు, ఫ్యాన్ వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వడదెబ్బ తగలకుండా, డీహైడ్రేషన్ లాంటివి జరగకుండా సంబంధిత యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒంటి పూట విద్యార్థులకు మాత్రమే ఇచ్చే యాజమాన్యాలు లేకపోలేదు, ఈ దృష్ట్యా యాజమాన్యాలు మానవతా దృక్పథంతో విద్యార్థులకు మాత్రమే సెలవు ఇచ్చి ఉపాధ్యాయులను క్యాంపెనింగ్ పేరుతో ఎండలో తిప్పి, హింసించే ప్రైవేటు విద్యా సంస్థలపైన యజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఆయా పాఠశాల లపై చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర కమిటీ , షబ్బీర్ అలీ అదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా టీపీటీఎఫ్ ఆందోళనలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు అనిల్, సల్మాన్, అశోక్, కృష్ణారెడ్డి, స్రవంతి, పవన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ గురుకుల సంస్కార విద్యపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ రైల్వే గేట్ హైస్కూల్ పెరిక వాడ వరంగల్ వందన హైస్కూల్ శివనగర్ లో బుధవారం పాఠశాలలోని 6, 7, 8, 9 తరగతి సుమారు 200మంది విద్యార్థులకు సంస్కార వికాసం విద్యపై అవగాహన కల్పించారు. పెద్దలను, తల్లిదండ్రులను తాతమ్మ, నాన్నమ్మలను గౌరవంగా చూడడం, మర్యాదగా మాట్లాడడం, పద్ధతులు నేర్చుకోవాలన్నారు. అమ్మ నాన్నలను ప్రత్యక్ష దైవాలుగా పూజించాలని, విద్యార్థులకు తెలియచేశారు. మొబైల్ వాడకంలో వింత పోకడలను దుష్పరిణామాలను తెలియజేస్తూ మోసాలకు పాల్పడుతున్న, మరణాలకు దారితీస్తున్న ఆప్ ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఎల్పీజీ ఇండియా కోఆర్డినేటర్ పులి శ్యాం కుమార్ అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, వందన హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్యామ్ అధ్యక్షతన ఆయా పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి నిర్వహణలో జరిగింది. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యుడు ప్రధాన కార్యదర్శి సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ సీజన్ సంజీవరావు రిటైర్డ్ సబ్ ఇన్ స్పెక్టర్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, రాజేంద్రప్రసాద్, జాయింట్ సెక్రెటరీ, ట్రెజరరీ డాక్టర్ వీరస్వామి, నరసింహరాములు, డి.రాజమౌళి, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కడియం కావ్య అభ్యర్థిత్వంపై ఉద్యమ నేతల మండిపాటు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వరంగల్ లోక్ సభ స్థానానికి అభ్యర్థిగా నిన్న కడియం కావ్యను ప్రకటించిన నేపథ్యంలో గురువారం సుబేదారిలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నేత స్వగృహంలో లోక్ సభ బీఆర్ఎస్ ఆశావాహ అభ్యర్థులు, ఉద్యమనేతలందరూ భేటి అయ్యారు. భేటి అయిన వారిలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు, చింతల యాదగిరి, బోడ డిన్నా, జోరిక రమేష్, బండి రజినికుమార్, బొల్లికొండ వీరేందర్ బీఆర్ఎస్ నాయకులు బుద్దే వెంకన్న, పొలపల్లి రామ్మూర్తి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న హైద్రాబాద్ లో నిర్వహించిన సమావేశానికి కడియం శ్రీహరి మమ్ములను ఆహ్వానించకుండా అవమానించడాని నిన్నటి సమావేశంలో ఉద్యమ కారుల ప్రస్తావన కొంత మంది నేతలు తీసుకొచ్చి ఎంపీ సీటు కేటాయించాలని కోరారని, కానీ కేసీఆర్ కడియం శ్రీహరి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని వాపోవడం జరిగిందన్నారు. కడియం శ్రీహరి కుట్రలకు డా.తాటికొండ రాజయ్య, అరూరి రమేష్ లు బలి అయ్యారని, వారు పార్టీ వీడి వెళ్లిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ను కూడా కడియం బలి చేశాడన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పునరాలోచించాలని లేకపోతే ఈ ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ ఉనికి కష్టమన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కనీసం సభ్యత్వం లేని, ఉద్యమంలో కానీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని కడియం కావ్యకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఒకే కుటుంబానికి రెండు పదవులు ఎలా ఇస్తారని, లోక్ సభ సెగ్మెంట్ పరిధిలో వెయ్యి ఓట్లు లేని బైండ్ల సామాజిక వర్గానికి టికెట్ కేటాయించడం మాల, మాదిగలను కేసీఆర్ అవమానించారని విమర్శించారు. దళితుడిగా చెలామణి అవుతున్న కడియం శ్రీహరి దళిత జాతికి ఒరుగబెట్టింది ఏమి లేదని, తన కూతురి కోసం బ్లాక్ మెయిల్ చేసి టికెట్ ఇప్పించుకున్నాడని అన్నారు. అస్సలు కడియం కావ్య ఎస్సీ కాదు, పొరుగు రాష్ట్రానికి చెందిన వ్యక్తిని మతాంతర వివాహమాడిందని, కావ్య ఎస్సీ కాదని అన్నారు. ఎస్సీ రిజర్వ్ డ్ అయిన వరంగల్ లోక్ సభ సీటును నిజమైన ఎస్సీ నాయకుడికి ఇవ్వాలని అన్నారు. కడియం శ్రీహరి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఈ జిల్లాలో ఎదుగకుండా చేసిన దళిత దొర అని అన్నారు. రెండు మూడు రోజుల్లో మా కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలిపారు.

# 16న జాతీయ లోక్ అదాలత్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కోర్టు జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల16న శనివారం జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వివిధ కేసులలో కక్షిదారులు తమతమ కేసులను రాజీ కుదుర్చుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, భూతగాదా,మోటార్ వెహికల్ యాక్సిడెంట్, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ(దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులు,ఇతర రాజీ పడదగు అన్ని కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలథ్ లో రాజీ పడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరచి రాజీ కుదుర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, కోర్టుల చుట్టూ తిరిగి ఎంతో విలువైన తమ సమయాన్ని (కాలాన్ని) మరియు డబ్బును కోల్పోకుండా చక్కని జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో నేరుగా కోర్టులో హాజరై తమ కేసులను పరిష్కరించుకొని జాతీయలోక్ అదాలత్ విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులతోనూ, వేరువేరుగా సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసులలో మొత్తం పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఇందులకు గాను మొత్తం ఐదు లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన జాతీయలోక్ అదాలత్ లను విజయవంతం చేయుటకు పోలీస్ అధికారులు, న్యాయవాదులు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. లోక్ అదాలత్ ను వినియోగించుకునే విషయమై ఎటువంటి సలహాలు, సందేహాలకు లేదా ఏదేని న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందగలరని తెలిపారు.

# షీ టీమ్‌లతో సమస్యలు పరిష్కరించుకోవాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజ్ మహబూబాబాద్ తరపున భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం-వరంగల్, తెలంగాణ, జిల్లా స్థాయి ఎన్ఐబీఓయూఆర్ హూడ్ యూత్ పార్లమెంట్- 2024 ఈ షీటీం అవగాహన ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద అవగాహన కార్యక్రమంలో షీ టీం గురించి వివరిస్తూ మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించాలనే దృక్పథంతో 2014 అక్టోబర్ 24న ఏడీజీపీ స్వాతీ లక్రా మహిళా భద్రతా విభాగానికి ఇంచార్జిగా మన రాష్ట్రంలో షీటీమ్‌లను స్థాపించారు. కొత్త జిల్లాల విభజన తర్వాత 2016 డిసెంబర్ 22న మహబూబాబాద్‌లో షీటీం ప్రారంభమైందని వివరిస్తూ దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100, షీ టీం నెంబరుకు సంప్రదించాలన్నారు. ఆడవాళ్లు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి, వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలిపారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలన్నారు. సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదన్నారు. ఒకవేళ సోషల్ మీడియాలో హరాస్మెంట్, సైబర్ క్రైమ్ కు గురైతే తక్షణమే షీ టీమ్ కానీ, పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చారు. షీ టీంను సంప్రదించడానికి %ు= జశీఎవ% విధానాన్ని %టుఎవ ఎశీశీని, ఎషఱవతీ, ×అర్ఘుస్త్రతీుఎ% ఉపయోగించుకోవాలని, అలాగే సోషల్ మీడియాలో కూడా షీ టీంను సంప్రదించవచ్చని




తెలియజేశారు. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు, 1930, ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 200మంది విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని, అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్ మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలన్నారు. షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని తెలిపారు. కాబట్టి ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్సప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రోగ్రాంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్ డిస్టిక్ సభ్యులు, మహబూబాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది, సీ టీమ్ ఏఎస్ఐ ఆనందం, షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి పాల్గొన్నారు.

## కారల్ మార్క్స్ చిత్రపటానికి నివాళి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహనీయుడు మార్క్స్ ప్రపంచ దేశాలలో శ్రమ చేసే వర్గం ప్రయోజనాలను కాపాడటానికి కమ్యూనిజం అనే సిద్ధాంతాన్ని తెచ్చిన మహనీయుడు మార్క్స్ అని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు తొర్రూరులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కారల్ మార్క్స్ చిత్రపటానికి నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రెక్కలు ముక్కలు చేసుకొని చెమటలు చిందించే శ్రామిక వర్గం దోపిడి గురైందన్నారు. వారి శ్రమ శక్తికి తగ్గట్టుగా ఆదాయాలు పెరగటం లేదని, దీనిని కర్మ సిద్ధాంతం కాకుండా శ్రమ దోపిడీ అని మార్క్స్ నిరూపించాడన్నారు. అయన పెట్టుబడి గ్రంథం రచన ద్వారా కష్టజీవుల శ్రమను ఎవరెవరూ, ఏ ఏ రూపాలలో దోచుకుంటారో విడమర్చి చెప్పిన మహా గ్రంథమని అన్నారు. భారతదేశంలో మోడీ సర్కార్ అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు అంబానీ, ఆదానీ లాంటి పది కార్పొరేట్ సంస్థలకు ఆదాయాన్ని రెట్టింపు చేస్తూ దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదరిక నిర్మూలన,నిరుద్యోగుల కు ఉద్యోగ అవకాశాల కల్పన,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం,అందరికీ విద్యా సమాన హక్కు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లాంటి అంశాలను అమలు చేస్తానని ఇచ్చిన మాట తప్పారని అన్నారు. దేవుడు పేరుతో మతం పేరుతో ప్రజల దృష్టిని మళ్లించి హిందూ మతోన్మాదాన్ని పెంచి పోషించే విధానాలను ముందుకు తీసుకొస్తున్న మోడీ సర్కార్ పై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం ఎక్కువ పని తక్కువగా ఉందని రైతు రుణమాఫీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 6 గ్యారంటీలను లబ్ధిదారులందరికీ పారదర్శకంగా అందకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాస్ లైన్ ప్రజాపంథా తొర్రూరు సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ తో పాటు లక్ష్మయ్య, రాములు, వెంకన్న బాలు, మహేష్, యాకయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కిడ్నీ దినోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రపంచ కిడ్నీ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి , మంచి ఆహారపు అలవాట్లు నేర్చుకోవాల డాక్టర్ బి.మల్లేశ్వర్ నెఫ్రోలోజిస్ట్ అన్నారు. ముందుగా సంరక్ష హాస్పిటల్ సీనియర్ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ బొట్టు మల్లేశ్వర్ కిడ్నీ పేషెంట్ల మధ్యలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నెఫ్రోలజిస్ట్ డాక్టర్ బొట్టు మల్లేశ్వర్ కిడ్నీ పేషెంట్లతో, ప్రజలతో మాట్లాడుతూ ఈ రోజుల్లో వేగంగా మారుతున్న జీవనశైలి , తప్పుడు ఆహరపు అలవాట్ల కారణంగా ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారు. కిడ్నీల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మార్చి 14న నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ బి.మల్లేశ్వర్ ను శాలువాతో బొకె, మొమెంటోలతో సత్కరించారు. పెద్దఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతి రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ లష్మిదీపక్, డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ శ్రావ్యరెడ్డి, సరిత, సాయి, జ్యోతి, ఇంచార్జి ఎం.సాయితేజ, కె.శ్రీనివాస్, హుస్సె న్, రాజు, ఆనంద్,హెచ్ ఆర్ మౌనిక, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ గౌడ బార్ , బీట్ బజార్ లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడి ఆద్వర్యంలో 250 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ చైర్మన్ లయన్ కానుగంటి సుభాష్, రీజియన్ సెక్రటరీ లయన్ లేడి కానుగంటి నిర్మల, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ పిల్లలమర్రి శ్రీధర్, సహాయక కార్యదర్శి లయన్ వీణవంక రమేష్, కోశాధికారి లయన్ తొగుటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# ఆయన సలహా పాటిస్తా

## బాలీవుడ్ టి అలియా భట్ వెల్లడి



సినిమాల ఎంపిక విషయంలో తనకు రాజమౌళి సలహా ఇచ్చారని నటి అలియా భట్ తెలిపారు. ఆయన దర్శకత్వంలో 'ఆర్ఆర్ఆర్'లో నటించిన మెప్పించారు అలియా. తాజాగా ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దర్శకధీరుడు ఇచ్చిన సలహాను పంచుకున్నారు. 'చిత్రాలను ఎంపిక చేసుకొనే విషయంలో నేను మొదటి నుంచి ఒత్తిడికి లోనవుతుంటాను. అదే విషయం రాజమౌళికి చెప్పాను. 'ఏది ఎంచుకున్నా ప్రేమతో చేయండి. అప్పుడు సినిమా ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులు మీ నటనను ప్రశంసిస్తారు. మీకు కనెక్ట్ అవుతారు. ఈ ప్రపంచంలో ప్రేమతో చేసే పనికి మించిన గొప్పది ఏదీ లేదు' అని ఆయన చెప్పారు. అప్పటి నుంచి అదే పాటిస్తున్నా. ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా వద్దకు వచ్చిన ప్రతి కథకు ఓకే చెప్పేదాన్ని. నిజం చెప్పాలంటే నాకు సహనం తక్కువ. ఇప్పుడు ఆ పద్ధతి మారింది. ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు ఎంతకష్టమైన పాత్రనైనా అంగీకరించాలని నిర్ణయించు కున్నా' అని అలియా తెలిపారు. ప్రస్తుతం అలియా ప్రధానపాత్రలో 'జిగ్రా' రూపొందుతోంది.వాసన్ బాలా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తన ప్రొడక్షన్స్‌పై కరణ్ జోహార్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రమిది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. సెప్టెంబర్ 27న విడుదల కానుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలను అలియా పంచుకోగా అవి ఆకట్టుకున్నాయి.



# మమితా బైజు నటన అద్భుతం



## ప్రేమలు హీరోయిన్‌కు రాజమౌళి కితాబు

'గిరిజ (గీతాంజలి ఫేమ్), సాయి పల్లవి (ఫిదా ఫేమ్) ఎలా అయితే మ్యాజిక్ క్రియేట్ చేశారో మమితా బైజు అలా చేసింది. ఎంతో చలాకీగా నటించింది'.. 'ప్రేమలు' సక్సెస్ మీట్‌లో యంగ్ హీరోయిన్‌కు డైరెక్టర్ రాజమౌళి ఇచ్చిన ప్రశంస ఇది. అగ్ర దర్శకుడు ఇలా అభిప్రాయం వ్యక్తం చేయడంతో ఇప్పుడు అందరి దృష్టి ఆమెపై పడింది. మలయాళంలో విజయవంతమైన 'ప్రేమలు' సినిమాని అదే పేరుతో రాజమౌళి తనయుడు కార్తికేయ తెలుగులో విడుదల చేశారు. కంటెంట్ బాగుంటే ఏ భాషలో తెరకెక్కిన చిత్రాన్నైనా తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారనేది ఈ సినిమాతో మరోసారి రుజువైంది. నటీనటులు, దర్శకుడు.. అందరూ ఇక్కడి వారికి కొత్తే. కానీ, వారి ప్రతిభ కట్టిపడేసింది. ముఖ్యంగా మమిత అందం, అభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ రీనూ పాత్రలో ఒదిగిపోయి ఎంతోమందికి అభిమాన నటిగా మారింది. దీంతో, సామాజిక మాధ్యమం ఎక్స్‌లో.. ఆమె గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ క్లిప్పింగ్స్, 'ప్రేమలు'లోని పాటలు, ఆమె ఫొటోలు వైరల్ అయ్యాయి. 'న్యూ క్రష్', 'క్యూట్' అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి. నేరుగా తెలుగులో నటించకపోయినా డబ్బింగ్ చిత్రంతో ఇంతటి క్రేజ్ సొంతం చేసుకోవడం విశేషం. ఈ అందాల భామకు కోలీవుడ్‌లో వరుస అవకాశాలు వస్తున్నాయి. జీవీ ప్రకాశ్ కుమార్ సరసన ఆమె నటించిన 'రెబల్' మార్చి 22న విడుదల కానుంది. విష్ణు విశాల్ హీరోగా తెరకెక్కనున్న ఓ చిత్రంలో మమిత హీరోయిన్‌గా ఫిక్స్ అయిందని సమాచారం. ఈ బ్యూటీకి 'ప్రేమలు' 16వ సినిమా. మిగిలిన చిత్రాలన్నింటిలో సపోర్టింగ్ క్యారెక్టర్లు ప్లే చేసింది. ఈ ముద్దుగుమ్మ నటించిన తొలి చిత్రం 'సర్వోపరి పలక్కరన్' (2017). ఆమె నటించిన 'హనీ బీ 2: సెలబ్రేషన్స్' అదే ఏడాది విడుదలైంది. 'డాకినీ', 'స్కూల్ డైరీ', 'వికృతి', 'కిలోమీటర్స్ అండ్ కిలోమీటర్స్', 'ఆపరేషన్ జావా' వంటి విభిన్నతరహా కథల్లో భాగమైంది. 'ఖోఖో' (2021) సినిమాలో ఖోఖో గేమ్ టీమ్ కెప్టెన్‌గా వైవిధ్యం ప్రదర్శించి, ఉత్తమ సహాయ నటిగా 'కేరళ ఫిల్మ్ క్రిటిక్స్ అవార్డు' అందుకుంది. గతేడాది 'ప్రణయ విలాసం', 'రామచంద్ర బాక్ అండ్ కో' సినిమాలతో మలయాళ ప్రేక్షకుల్ని అలరించింది. తెలుగు సినిమాలంటే ఇష్టమని, తాను చూసిన తొలి తెలుగు చిత్రం 'మగధీర' అని మమిత ఓ సందర్భంలో తెలిపింది. ఆ చిత్రాన్ని, 'ఈగ'ను ఎన్నోసార్లు చూశానని చెప్పింది. అల్లు అర్జున్ అభిమానినని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తన మనసులో మాట బయటపెట్టింది. కేరళలోని కొట్టాయంలో జన్మించిన మమిత ప్రస్తుతం.. సైకాలజీలో గ్రాడ్యుయేషన్ చేస్తోంది. పాఠశాల రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేది. కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. అలా ఓసారి స్కూల్‌లో ఇచ్చిన ప్రదర్శనకు సంబంధించిన ఫొటో ఆమెకు 'సర్వోపరి..'లో అవకాశం తెచ్చిపెట్టింది.





# ఇలాంటి సినిమా ఎప్పుడూ రాలే

## గామిపై విశ్వక్‌సేన్ వ్యాఖ్య

విశ్వక్ సేన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'గామి' ద్వారా విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. తాజాగా తిరుపతి వెళ్లిన విశ్వక్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'చాలా రిస్క్ చేసి 'గామి' తీశాం. ఇది కమర్షియల్‌గా హిట్ అయినందుకు చాలా ఆనందంగా ఉంది. మేం ఆరేళ్లు కష్టపడి తీసిన సినిమా ఇది. మా సినిమా నలుగురు పెద్ద మనుషులు చూసి.. మాట్లాడితే బాగుంటుంది. ఇది మన తెలుగు సినిమా. ఇలాంటి చిత్రం ఇప్పటి వరకు రాలేదని గర్వంగా చెబుతాను. మరో 20 ఏళ్ల తర్వాత తెలుగులో ఇలాంటి సినిమా వచ్చిందని గర్వంగా చెప్పొచ్చు. నేను ఓవర్ కాన్ఫిడెన్స్‌తో చెబుతోన్న మాటలు కావు. సినిమా రిలీజైన నాలుగు రోజులకు చెబుతున్నానంటే నాకెంత నమ్మకముందో అర్థం చేసుకోవాలి. కొందరు కావాలనే నెగెటివ్ రివ్యూ ఇస్తున్నారు. ఇదంతా ఎవరు చేస్తున్నారో తెలియదు. వారి గురించి పట్టించుకునేంత సమయం నాకు లేదు' అన్నారు. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు విశ్వక్ ధన్యవాదాలు చెప్పారు. ప్రస్తుతం విశ్వక్ సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లో నటిస్తున్నారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో ఇది రానుంది. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్, వినోదం నిండిన కథతో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో ఆయన పూర్తి మాస్ గెటప్‌లో కనిపించనున్నారు. నేహాశెట్టి హీరోయిన్‌గా అలరించనున్నారు. ఇప్పటికే పాటలకు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# శేఖర్ కమ్ములతో నాగ్, ధనుష్ సినిమా



కుబేర' కోసం దర్శకుడు శేఖర్ కమ్ములతో చేతులు కలిపారు కథానాయకులు ధనుష్, నాగార్జున. ఈ ముగ్గురి కలయికలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రష్మిక కథానాయిక. ఈ సినిమా కొత్త షెడ్యూల్ బ్యాంకాక్‌లో ప్రారంభమైనట్లు చిత్ర బృందం బుధవారం ప్రకటించింది. నాగార్జునతో పాటు మరికొందరు కీలక నటులు ఈ చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా యాక్షన్‌తో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించ నున్నారు. మాఫియా నేపథ్యమున్న ఓ ఆసక్తికర కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతున్నట్లు ప్రచారం వినిపిస్తోంది.



# బీఆర్ఎస్ మీటింగులకు.. మేయర్ డుమ్మా!

## కేసీఆర్, కేటీఆర్ మాటలు బేఖాతర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి గత కొంత కాలంగా తనకు రాజకీయ పునర్జన్మనిచ్చిన బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లను ఏ మాత్రం ఖాతర్ చేయడంలేదన్న ప్రచారం సాగుతోంది. బుధవారం హైదరాబాద్ లో కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి కూడా ఆమె గైర్హాజరయ్యారు. అధిష్ఠానం మాటను ఆమె పెడచెవిన పెట్టడంపై సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు. అసలు పార్టీలో కొనసాగుతున్నారా లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ ఓటమిపాలై కష్టకాలంలో ఉంటే అండగా నిలువాల్సిన మేయర్ పక్క చూపులు చూడడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతలతో టచ్ లో ఉంటూ ఆదరించిన పార్టీని ఆగం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరు పవర్లో ఉంటే..ఆ పార్టీలో చేరిపోవడం, పదవులను అనుభవించడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలుత టీడీపీ, ఆ తర్వాత బీఆర్ ఎస్ లో ఉండి వివిధ పదవులను అనుభవించి నేడు మరో పార్టీలో చేరేందుకు సిద్ధం కావడాన్ని బీఆర్ ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకుంటున్నట్లు వ్యవహరిస్తున్న మేయర్ ను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. పార్టీ మీటింగులు, అంతర్గత సమావేశాలకు దూరంగా ఉంటున్న ఆమెను పక్కన బెట్టాలని సూచిస్తున్నారు. లేకుంటే ప్రజల్లో పార్టీకి చెడ్డ పేరు వస్తుందంటున్నారు. అయితే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి మేయర్ డుమ్మా కొట్టడంపై కేసీఆర్, కేటీఆర్ కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెప్పుకొంటున్నాయి.



# కలెక్టర్‌కు టీఎన్జీవోస్ డైరీ అందజేత

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో టీఎన్జీవోస్ డైరీని జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఉపయోగపడే జీవోలు, నియమ నిబంధనలు, సర్వీస్ రూల్స్ ను ఒకే చోట పొందుపరచి ప్రభుత్వ శాఖల సమాచారాన్ని కూడా క్రోడీకరించి ఉద్యోగులకు ఉపయోగపడేలా డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, సహాధ్యక్షులు హేమ నాయక్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, దుర్గారావు, సంయుక్త కార్యదర్శులు నూతన్ పబ్లిసిటీ కార్యదర్శులు శంకేసి రాజేష్, సునితా నాయర్, జిల్లా బాధ్యులు సందీప్, శ్వేత, గణేష్, సిటీ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు వెలిశాల రాజు, మధుచంద్ర, కోశాధికారి శ్రీనివాస్, సుదర్శన్, ప్రశాంత్, నిరంజన్ రెడ్డి, చందు, నాగేశ్వరరావు, భాస్కర్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు రఘు, మహేందర్, సుమన్, సునీత, ప్రవీణ్ తదితర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాతృత్వం చాటిన ఉద్యోగులు

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** కేటీపీపీ ఉద్యోగులు దాతృత్వం చాటుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో అర్టిజన్ గ్రేడ్ 2 కార్మికుడిగా ఎలక్ట్రిసిటీ మేయింటనెన్స్ డివిజన్ రెండో దశలో పనిచేస్తున్న నాంపల్లి కుమారస్వామి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం పెద్దకర్మ నిర్వహిస్తున్న సందర్భంగా తోటి ఆర్టిజన్ కార్మికులు, ఇంజనీర్లు కలిసి రూ.55 వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్టిజన్ కార్మిక నాయకులు చిలువేరు మల్లయ్య, బొమ్మకంటి రాజేందర్, కోల శ్యాం, మామిండ్ల నాగరాజు, ఇనుగాల కుమార్, నారదాసు కృష్ణ, సూర శశాంక్, ట్రేడ్ యూనియన్ నాయకులు టీఆర్వీకెఎస్ జెన్ కో అధ్యక్షుడు ఎలకంటి రగోత్తం, ఐఎన్ టీయూసి నాయకులు మాధవరావు రాజు, 1104 కనకరాజు ఇంజనీర్స్ అసోసియేషన్ నుంచి మాకుల సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మెదడు వాపు మళ్లీ వస్తోంది

## యశోదలో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు

## ఆసుపత్రి కన్సల్టెంట్, న్యూరాలజిస్ట్ డాక్టర్ జి.వరుణ్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మెదడువాపు వ్యాధి మళ్ళీ ప్రబలుతోంది. ఈ వ్యాధిని సరైన సమయంలో గుర్తించి వైద్యం అందించకపోతే ప్రాణాప్రాయం తప్పదని యశోద హాస్పిటల్ కన్సల్టెంట్, న్యూరాలజిస్ట్ డాక్టర్ జి.వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం హనుమకొండలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. తద్వారా వైరస్ సోకిన ప్రాంతమంతా వాపు వస్తుందని, ఇది వెన్నెముకకు కూడా పాకవచ్చన్నారు. వైద్య పరిభాషలో మెనింజో ఎన్ సెఫిలిటిస్ అని పిలిచే ఈ జబ్బును సామాన్య భాషలో మెదడువాపుగా వ్యవహరిస్తారన్నారు. తలనొప్పి, మెడ కొయ్యబారడం, మెడనొప్పి, జ్వరం, నిస్త్రాణ, ముక్కుకారడం, వాంతులు కావడం, కండరాల బలహీనత, మాట్లాడడానికి ఇబ్బంది, కాంతిని సహించలేకపోవడం, సరిగా ఆలోచించలేకపోవడం, మాట్లాడలేకపోవడం, విచిత్రంగా ప్రవర్తించడం లాంటివి మెదడువాపు వ్యాధి సోకిన వారికి సాధారణంగా కనిపించే లక్షణాలన్నారు. మెదడు వాపు వ్యాధికి యశోదలో అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ యువకుడిని అనుభవజ్ఞులైన యశోధ ఆసుపత్రి సిబ్బంది రక్షించగలిగిందన్నారు. హైదరాబాద్ మలక పేట యశోదా ఆసుపత్రిలోనే కాకుండా యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ చిదుర తెలిపారు.



# దివ్యాంగుల సేవ.. విశ్వమానవ సేవతో సమానం

## డాక్టర్ అనితా రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దివ్యాంగుల సేవ..విశ్వమానవ సేవతో సమానమని నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. బాల సముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు బొమ్మల పుస్తకాలు, నోట్ బుక్స్, డ్రాయింగ్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి అనితా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. బండా రామలీల ఆధ్వర్యంలో, కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనితా రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వమానవ అన్నారు. బధిరులైన పిల్లలు బాగా చదువు కోవాలని, క్రమశిక్షణతో మంచి నడవడికతో, ఒక లక్ష్యం పెట్టు కొని చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువు కోవాలని సూచించారు. వీరి సంరక్షణ వసతి కోసం బిల్డింగ్ నిర్మాణం చేపడుతున్నామని, దాతలు తమవంతు సాయం చేసేందుకు ముందుకు రావాలని డాక్టర్ అనితా రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బండా రామలీల, కళ్యాణ్, రాధిక సిబ్బంది పాల్గొన్నారు.

# 10.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

## విలువ రూ.2.50 లక్షలు | ఇద్దరు నిందితుల అరెస్ట్

**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ బంగ్లా శివారు కాకతీయ కళాతోరణం సమీపంలో బుధవారం రాత్రి గంజాయి తరలిస్తున్న ఇద్దరు నింధితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 10.5 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తొర్రూరు డీఎస్పీ సురేష్ తెలిపారు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మరిపెడ మండలం దుబ్బ తండకు చెందిన బానోత్ బావ్ సింగ్, ఖమ్మం జిల్లా ముస్తఫా నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ బత్తుల వెంకటేష్ ఒక తెల్లని బస్తా సంచిలో గంజాయి పెట్టుకొని ఖమ్మం నుంచి మరిపెడ వైపు బైక్ పై వస్తుండగా అనుమానించి అదుపులోకి తీసుకొని పరిశీలించగా గంజాయి అభించిందని వివరించారు. దీని విలువ రూ.2.50 లక్షలు ఉంటుందన్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు బైక్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇతర పోలీస్ సిబ్బందిని డీఎస్పీ సురేష్ అభినందించారు.

### రైల్వే స్టేషన్ సమీపంలో..

వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో భారీగా గంజాయి పట్టుకున్నారు. గురువారం రాత్రి పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించిన మిల్స్ కాలనీ పోలీసులు గంజాయితో వెళుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై పోస్టు మార్టన్ నిర్వహిస్తున్నారు. అయితే రెండు రోజుల క్రితం హంటర్ రోడ్డులో భారీగా గంజాయి పట్టుకున్న విషయాన్ని మరువకముందే మరో ముఠా పెద్ద మొత్తంలో గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com